మరోసారి జగనన్న ప్రభంజనం



భూమన అభినయ్ ప్రచారానికి వేలాదిగా హాజరైన జనం

- సంక్షేమ సారథి జగనన్నకు పట్టం కట్టనున్న ప్రజలు
- టీడీపీ మేనిఫెస్టో నమ్మేస్థితిలో జనం లేరు
- తిరుపతిలో కూటమిని తరిమికొట్టేందుకు అందరూ సిద్ధం
- అద్భుతంగా అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి
- 33, 34, 35, 43, 44 వార్డులలో భూమన అభినయ్ ఎన్నికల ప్రచారం

తిరుపతి మంగళం: దేశ రాజకీయాలలోనే ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ పథకాలను అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో మరోసారి ప్రభంజనం సృష్టించడం తథ్యమని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ తెలిపారు. తిరుపతి 33, 34, 35, 43, 44వ వార్డులలో శుక్రవారం కార్పొరేటర్లు దూది కుమారి, శ్రావణి మునిరామిరెడ్డి, వరికుంట్ల నారాయణ, ఆవుల రాధ మురళీ యాదవ్, దినేష్‌రాయల్ ఆధ్వర్యంలో భూమన అభినయ్ వేలాది మందితో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్నకు జేజేలు పలుకుతూ అభినయ్‌పై పూల వర్షం కురిపిస్తూ హారతులతో స్థానిక ప్రజలు నీరాజనం పలికారు. గత పాలకులు ఎవ్వరికీ సాధ్యం కాని విధంగా తిరుపతిని అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన తర్వాతే నగర ప్రజల వద్దకు వచ్చి ధైర్యంగా ఓట్లు అడుగుతున్నానని అభినయ్ చెప్పారు. అదే టీడీపీ, జనసేన కూటమి నాయకులు గతంలో తాము ఈ అభివృద్ధి చేశామని చెప్పుకునే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. తిరుపతిలో తాను చేసిన అభివృద్ధిని చూసి తనకు ఓట్లు వేసి గెలిపించాలని స్థానిక ప్రజలను అభ్యర్థించారు. గత ఐదేళ్లల్లో జగనన్న అందించిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి దరికి చేరాయన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలంతా మరోసారి జగనన్నకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. చంద్రబాబు మేనిఫెస్టోలో పెట్టిన హామీలు ఏ ఒక్కటైనా నెరవేర్చేలా ఉన్నాయా అని ప్రశ్నించారు. ఆ మేనిఫెస్టోని అమలు చేయడం సాధ్యం కాదన్న విషయాన్ని బీజేపీ నాయకులే తేల్చి చెప్పారంటే చంద్రబాబు ప్రజలను ఏ విధంగా మోసం చేయాలని చూస్తున్నాడో అర్థమవుతోందన్నారు. రాష్ట్రంలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలు, తిరుపతిలో తాను చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఓట్లు వేసి గెలిపిస్తే ఐదేళ్లు మీ బిడ్డగా సేవ చేస్తానని హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ నాయకులు దూది శివరాయల్, అశోక్, నాగిరెడ్డి, మద్దాలి శేఖర్‌రాయల్, రాజ, కేతారి లక్ష్మీలీలావతి, నాదముని, చందురాయల్, యోగాంజనేయులురెడ్డి, రాఘవులునాయుడు, పద్మజ, జక్కన్న, గిరి, ముస్తఫా, గౌతమ్, దీపక్, మణి పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో పువ్వులు అందజేసి అభిమానాన్ని చాటుకుంటున్న పిల్లలు



ఎన్నికల ప్రచారంలో అభినయ్‌కు హారతులు పడుతున్న స్థానిక మహిళలు



ఎన్నికల ప్రచారంలో గుమ్మడికాయలతో అభినయ్‌కి దిష్టి తీస్తున్న స్థానికులు



గజమాలతో సత్కారం

వైఎస్సార్ సీపీలోకి చేరికల వెల్లువ

- టీడీపీ, జనసేన నుంచి భారీగా వైఎస్సార్ సీపీలో చేరిక
- కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి, అభినయ్



చింతకాయలవీధికి చెందినవారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: రాష్ట్రంలో ప్రజలను వంచించడానికి ఏర్పడిన టీడీపీ, జనసేనలకు ఆ పార్టీల నాయకులు, కార్యకర్తలు గుడ్‌బై చెబుతున్నారు. తిరుపతి చింతకాయల వీధిలో వైఎస్సార్ సీపీ నాయకుడు మోహన్‌యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు భారీ ఎత్తున టీడీపీ, జనసేనను వీడారు. వారికి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కండువాలు కప్పి వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానించారు. తిరుపతి 35వ డివిజన్ భవానీనగర్‌లో అధ్యక్షుడు దినేష్‌రాయల్ ఆధ్వర్యంలో భారీఎత్తున టీడీపీ, జనసేన నుంచి యువత వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజలను అబద్ధపు వాగ్దానాలతో మోసగించి వంచించడానికి ఏర్పడిన చంద్రబాబు కూటమిని కూలతోయడానికే వైఎస్సార్ సీపీలో చేరామని నాయకులు, కార్యకర్తలు తెలిపారు. తండ్రికి తగ్గ తనయుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు పేదల జీవితాలకు భరోసా అయ్యాయన్నారు. తిరుపతి అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న భూమన అభినయ్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. వైఎస్సార్ సీపీలో చేరినవారిలో రాజేష్, మహిధర్, వినోద్, మోహన్, జయలక్ష్మి, బుజ్జమ్మ, తేజ, పవిత్రారెడ్డి, చంద్రకళ, లీల, మధులత, ప్రేమ, లక్ష్మి, మౌనిక, కుసుమ ఉన్నారు.

ప్రజా సేవకే అంకితం

- తిరుపతి అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న అభినయ్
- భర్త గెలుపు కోసం భార్య విస్తృత ప్రచారం



32వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భూమన మోనీష

తిరుపతి మంగళం: తిరుపతిలో పుట్టి పెరిగిన బిడ్డగా ఊహ తెలిసినప్పటి నుంచి ప్రజా సేవకే అంకితమైన యువనాయకుడు భూమన అభినయ్ అని ఆయన సతీమణి భూమన మోనీష తెలిపారు. తిరుపతి 32వ డివిజన్‌లో కార్పొరేటర్ తిరుత్తణి శైలజ ఆధ్వర్యంలో భర్త గెలుపు కోసం భూమన మోనీష ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ వార్డులో ఆమె ఏ ఇంటికి వెళ్లినా హారతులు పట్టి అపూర్వ స్వాగతం పలికారు. నిత్యం ప్రజాసేవకే అంకితమై, తిరుపతి అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న తన భర్త అభినయ్‌ను ఆదరించి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. తిరుపతి బిడ్డగా మీలో ఒక్కడిగా ఉండే తన భర్త అభినయ్‌ని ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు తిరుత్తణి వేణు, దొరైరాజ్, ఆనంద్, ముఖేష్, పునీత, శేషగిరిరావు, సుబ్రమణ్యం, హరి, చంద్ర పాల్గొన్నారు.

ఎస్వీసీఈలో ఉద్యోగ నైపుణ్య శిక్షణ

తిరుపతి సిటీ: కరకంబాడి రోడ్డులోని ఎస్వీసీఈ కళాశాలలో శుక్రవారం ఉద్యోగ నైపుణ్యాలు, కెరీర్ అవేర్‌నెస్ అనే అంశంపై బీటెక్ మూడో సంవత్సరం విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి నైపుణ్యాల ప్రాధాన్యంపై అవగాహన పెంచుకోవాలన్నారు. వృత్తి రంగంలో స్థిరపడడానికి సాంకేతికత, కమ్యూనికేషన్, టీమ్ వర్క్, ప్రాబ్లమ్ సాల్వింగ్, సాఫ్ట్ స్కిల్స్ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కంపెనీలు కేవలం జ్ఞానాన్ని మాత్రమే చూడవని, నూతన ఆవిష్కరణలు, పరిశోధనాత్మక శక్తిపై దృష్టి సారిస్తాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతోపాటు సమయపాలన, శ్రమించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కౌటిల్య డైరెక్టర్ శ్రీధర్, మేనేజర్ ఎస్ఎస్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి పల్లెలో... మా నమ్మకం నువ్వే జగన్

– దుర్గసముద్రం, కేసీపేటలో జోరుగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రచారం



దుర్గ సముద్రంలో హారతులు పడుతున్న అవ్వతో ఆత్మీయ పలకరింపు

తిరుపతి రూరల్: పేదల ఇళ్లలో సంక్షేమ వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందని తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. ప్రతి పల్లెలోనూ మా నమ్మకం నువ్వే జగన్... అంటూ మరోసారి సంక్షేమసారథికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నార ఆయన పేర్కొన్నారు. సంక్షేమాభివృద్ధే తమ అజెండా అని పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి రూరల్ మండలం పరిధిలో దుర్గసముద్రం, కేసీపేట పంచాయతీలలో మన ఊరికి–మన మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గసముద్ర పంచాయతీలో యువత బైక్ ర్యాలీతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. మోహిత్‌రెడ్డి కూడా బైక్ నడిపారు. పార్టీ శ్రేణులు జెండాలు పట్టుకుని కదం తొక్కారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలు నీరాజనాలు పలికారు. అడుగడుగునా హారతులు పట్టారు. కరపత్రాలు అందజేసి రానున్న ఎన్నికల్లో బ్యాలెట్ నంబర్ –1 వరుసలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆదరించాలని కోరారు. అనంతరం బహిరంగ సమావేశాలు నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అడపారెడ్డిపల్లిలో క్రేన్ సాయంతో పార్టీ రంగులతో కూడిన గజమాలతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని సన్మానించారు. అనంతరం గ్రామంలో మోహిత్‌రెడ్డి రోడ్‌షో నిర్వహించారు. వాహనం ముందు కోలాటాలు, డప్పుల మోత మోగింది. స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తన తండ్రిలా అంకితభావంతో సేవ చేస్తానని ఆయన తెలిపారు. 'మీ బిడ్డగా ఆశీర్వదించండి.. మీ కోసం బాధ్యతగా పనిచేస్తాను' అని మోహిత్ రెడ్డి వెల్లడించారు.

జన సంక్షేమానికి మార్గదర్శకులు సీఎం జగన్

- పేదల పక్షాన నిలిచి పెత్తందారులతో పోరాటం
- వైఎస్సార్ సీపీ గెలుపుతోనే అభివృద్ధి
- ముస్లింలకు మైనారిటీ నేతల పిలుపు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ మైనారిటీ నాయకులు

తిరుపతి కల్చరల్: సంక్షేమ ఫలాలతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపి జన సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్గదర్శకుడిగా నిలిచారని వైఎస్సార్ సీపీ మైనారిటీ నేతలు స్పష్టం చేశారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో వైఎస్సార్ సీపీ మైనారిటీ విభాగం రీజనల్ కో–ఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.ఖాదర్‌బాషా మాట్లాడారు. టీడీపీతో పొత్తుపెట్టుకున్న బీజేపీకి ఎన్నికల అనంతరం మద్దతు ఇచ్చే ప్రసక్తే లేదని ఇటీవల సీఎన్ఎన్ ఛానల్ ఇంటర్వ్యూలో సీఎం జగన్ స్పష్టం చేశారన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపిస్తూ ప్రజల గుండెల్లో సంక్షేమ సారథిగా నిలిచిన జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లో మైనారిటీల ఓట్లు ఎంతో కీలకం కానున్నాయని తెలిపారు. మైనారిటీల అభ్యున్నతికి కృషి చేస్తున్న వైఎస్సార్ సీపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి చాంద్‌బాషా, ముస్లిం మైనారిటీ నాయకులు గఫూర్, షేక్ ఇనయతుల్లా, షేక్ మహ్మద్, మాలిక్, వివిధ మసీదుల ముత్తవల్లీలు పాల్గొన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ చట్టం తెచ్చింది బీజేపీ



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకురాలు రుద్రరాజు శ్రీదేవి

తిరుపతి కల్చరల్: ల్యాండ్ టైట్లింగ్ చట్టం తీసుకొచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో టీడీపీ నేత చంద్రబాబు, జనసేన పవన్‌కల్యాణ్ కుమ్మక్కై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అభాండాలు వేయడం తగదని వైఎస్సార్ సీపీ మహిళా నాయకురాలు, కో–ఆప్షన్ సభ్యురాలు రుద్రరాజు శ్రీదేవి విమర్శించారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆమె మాట్లాడారు. ల్యాండ్ టైటిల్ చట్టంతో ప్రజల భూములు దోపిడీ చేస్తున్నారంటూ జగనన్నపై కూటమి నేతలు దిక్కుమాలిన విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు. వెన్నుపోట్లకు ఆద్యుడైన చంద్రబాబు ప్రజల ఛీత్కారానికి గురైనా అధికార దాహంతో కుట్ర రాజకీయాలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. గతంలో 600కుపైగా హామీలతో చంద్రబాబు తీసుకొచ్చిన మేనిఫెస్టోను బుట్టదాఖలు చేసి దగా చేశారన్నారు. ప్రస్తుతం అధికారం దాహంతో ఆచరణ సాధ్యం కాని హామీలతో బాబు, పవన్ తీసుకొచ్చిన మేనిఫెస్టోను ప్రజలు నమ్మరన్నారు. మాట తప్పని, మడమ తిప్పని ప్రజానేత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని స్పష్టం చేశారు. కూటమి నీతిమాలిన కుట్రలకు రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. తిరుపతిలో అభివృద్ధికి దిక్సూచిగా నిలిచిన అభినయ్‌రెడ్డికి ప్రజలు అండగా నిలిచి భారీ మెజారిటీతో గెలిపించనున్నారని స్పష్టం చేశారు. కార్పొరేషన్ కో–ఆప్షన్ సభ్యుడు ఎస్.ఖాదర్‌బాషా, వైఎస్సార్ సీపీ నాయకురాళ్లు గల్లా కవిత, ఉషాదేవి, శైలజ పాల్గొన్నారు.

పన్ను వసూళ్లలో తిరుపతి మొదటి స్థానం



చీఫ్ కమిషనర్ నరసమ్మను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ కమిషనర్ దుర్గేష్‌సామ్రాట్, సిబ్బంది

తిరుపతి రూరల్: ఆదాయపు పన్ను వసూళ్లలో తిరుపతి రీజియన్ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినట్లు తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ఆదాయపు పన్నుశాఖ చీఫ్ కమిషనర్ ఎస్.నరసమ్మ కొనియాడారు. గత ఆర్థిక సంవత్సరంలో మొదటిసారిగా రూ.1100 కోట్ల పన్ను వసూళ్లను అధిగమించినట్లు తెలిపారు. ఏపీ ఆదాయపు పన్ను శాఖ చరిత్రలో ప్రప్రథమంగా చీఫ్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహిళా ఐఆర్ఎస్ అధికారిగా నిలిచిన నరసమ్మను తిరుపతి ట్యాక్స్ బార్ అసోసియేషన్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు హోటల్లో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆమె మార్గదర్శకంలో తిరుపతి రీజియన్ ప్రిన్సిపల్ కమిషనర్ దుర్గేష్ సామ్రాట్ ఆధ్వర్యంలో పన్ను వసూళ్లలో నెంబర్‌వన్‌గా నిలిచిందని పలువురు అభినందించారు. రివైజ్డ్ రిటర్న్స్‌లో జరిగిన భారీ అవినీతిని వెలికితీసి 16 వేల మందికి నోటీసులు జారీ చేసి, రూ.130 కోట్లకు పైగా జరిమానాలను వసూలు చేసిన తిరుపతి రీజియన్ ఆదాయపు పన్ను శాఖ అంటే దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని చీఫ్ కమిషనర్ నరసమ్మ కొనియాడారు. ఆదాయపు పన్నుశాఖ ప్రిన్సిపల్ కమిషనర్ దుర్గేష్‌సామ్రాట్ పాల్గొన్నారు.

యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘన



చిత్తూరు నుంచి వచ్చి తిరుపతిలో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు అనుచరులు అడుగు అడుగునా ఎన్నికల నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. సంజయ్‌గాంధీ కాలనీలో ఓ మసీదులో జనసేన పార్టీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. అధికారులు ఇకనైనా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

క్లుప్తంగా

5, 6 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోండి

తిరుపతి తుడా: తిరుపతి నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్‌ను ఓటర్లు ఈ నెల 5, 6వ తేదీల్లో వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని ఆమె తెలిపారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరుగా నమోదు కాబడి పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు, ఎన్నికల డ్యూటీలో ఉండే అధికారులు, ఉద్యోగులు, అత్యవసర సర్వీస్‌కు సంబంధించిన ఉద్యోగుల సౌకర్యార్థం ఈ ఏర్పాటు చేశామన్నారు. ఇందుకోసం పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఆ రెండు రోజుల్లో ఉదయం 9 నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఓటింగ్‌కు వచ్చినప్పుడు ఎన్నికల విధులకు నియమించబడిన ఉత్తర్వులు, ఉద్యోగి గుర్తింపు కార్డు, ఎపిక్ కార్డు లేదా ఇతర ఫొటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకుని రావాలన్నారు.


పట్టుదల ఉంటే లక్ష్యం సుసాధ్యం



కలెక్టరమ్మ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రత్నప్రభ, అకాడమీ ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: సాధించాలనే పట్టుదల ఉంటే ఎంతటి కష్టతరమైన లక్ష్యాన్నైనా సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ రత్న ప్రభ యువతకు పిలుపునిచ్చారు. నారాయణ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం ఓ ప్రైవేటు హోటల్లో సివిల్స్ పోటీ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా తాను రచించిన కలెక్టరమ్మ పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించి అందజేశారు. అభ్యర్థుల సందేహాలను ఆమె నివృత్తి చేసి పలు సూచనలు, సలహాలు అంద జేశారు. నారాయణ ఐఏఎస్ అకాడమీ ఉపాధ్యక్షుడు నాగేంద్రప్రతాప్, ఏజీఎం కిషోర డీజీఎం ఎం.శివనాథ్, ఏజీఎం సుధీర్ పాల్గొన్నారు.

ఉద్యోగ, కార్మిక, కర్షక వ్యతిరేకి బీజేపీ



మాట్లాడుతున్న ఐఎన్‌టీయూసీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు ఎల్.రత్నకుమార్

తిరుపతి కల్చరల్: కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ ఆదాయ వన రులో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగ, కార్మిక, కర్షకులను బీజేపీ ప్రభుత్వం దగా చేస్తోందని ఐఎన్‌టీయూసీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు ఎల్.రత్నకుమార్ విమర్శించారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్ వేదికగా ఐఎన్‌టీయూసీ 77వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నకుమార్ యూనియన్ నేతలతో కలిసి కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఆయన మాట్లాడుతూ 1947 మే 3వ తేదీన స్థాపించిన ఐఎన్‌టీయూసీ ఏడు దశాబ్దాలుగా కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజా, ఉద్యోగ, కార్మిక, కర్షక వ్యతిరేక బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. ఐఎన్‌టీయూసీ ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి మురళీధర్, ఉపాధ్యక్షుడు షఫీ ఉల్లా, కార్యదర్శి రంజిత్, కోశాధికారి శ్రీనివాసులు, అనూష పాల్గొన్నారు.

జల వనరులను దుర్వినియోగం చేయొద్దు

తిరుపతి సిటీ: జలవనరుల ద్వారానే మానవ సృష్టి నడుస్తోందని, వాటిని దుర్వినియోగం చేయరాదని ప్రొఫెసర్ ప్రసాద్ గోకలే సూచించారు. ఎస్వీ వేదిక్ వర్సిటీలో జరుగుతున్న విశ్వ వైదిక విజ్ఞాన సమ్మేళనంలో భాగంగా మూడో రోజు శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేదాలలో ఇమిడి ఉన్న వైదిక జల విజ్ఞానాన్ని తెలుసుకోవాలన్నారు. అనంతరం స్విమ్స్ వీసీ ప్రొఫెసర్ ఆర్వీ కుమార్ పత్ర సమర్పణం చేశారు. డాక్టర్ వంశీకృష్ణ ఘనాపాటి, ప్రొఫెసర్ కె.రామసుబ్రహ్మణ్యం, నేపాల్‌కు చెందిన ప్రొఫెసర్ సోమదేవ్ శతాంశు, ప్రొఫెసర్ కృష్ణన్, డాక్టర్ ప్రేమరాజ్ పూణే, కాశీనాథ్ పాల్గొని పత్ర సమర్పణ చేశారు. ఈ కార్యక్రమానికి వీసీ రాణి సదాశివమూర్తి, రిజిస్ట్రార్ రాధా గోవింద్ త్రిపాఠి, డాక్టర్ తారకరామ శర్మ, డాక్టర్ ఫణియజ్ఞేశ్వర యాజులు, డీన్ సుబ్రహ్మణ్యశర్మ, పీఆర్‌ఓ డాక్టర్ టి.బ్రహ్మాచార్యులు హాజరయ్యారు.

జీపు డ్రైవర్‌కు జైలు శిక్ష

తిరుపతి లీగల్: అధిక మోతాదులో మద్యం తాగి జీపును నడిపిన కేసులో రేణిగుంట మండలం, మామండూరుకి చెందిన షేక్ ఖాదర్‌బాషాకు రెండు రోజులు జైలు శిక్ష, రూ.10వేలు జరిమానా విధిస్తూ తిరుపతి నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం తీర్పు చెప్పారు. మద్యం తాగి వాహనం నడిపిన కేసులో నెల్లూరు, మంగళపూర్‌కు చెందిన డి.రవికి రూ.10 వేలు జరిమానా విధిస్తూ, కోర్టు విధులు ముగిసే వరకు కోర్టు హాల్లో నిలబడి ఉండాలని న్యాయమూర్తి తీర్పు చెప్పారు. స్వల్ప మోతాదులో మద్యం తాగి వాహనాలు నడిపిన 9 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసులు 11 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు.

క్లుప్తంగా

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

రామచంద్రాపురం: ఎవరైనా ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ చిరంజీవి తెలిపారు. శుక్రవారం మండలంలోని కన్నికాపురం, బలిజపల్లి, శాఖమూరికండ్రిగ గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవచ్చని, ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం, నగదు, బంగారం విలువైన వస్తువులు అక్రమంగా తరలివెళ్లకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. పోలీసు సిబ్బంది పరమేశ్వర్‌రెడ్డి, రమణయ్య, యోబు, ధనంజయులు, త్యాగరాజులు పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటు వేద్దాం



నెల్లుట్లవారిపల్లెలో ఎన్నికల ప్రచారం

భాకరాపేట: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి సంక్షేమ పథకాలను తిరిగి తెచ్చుకుందామని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిన్నగొట్టిగల్లు మండలంలోని నెల్లుట్లవారిపల్లె, జంగావాండ్లపల్లె, తిప్పిరెడ్డిగారిపల్లె, చిట్టెచెర్ల, రంగన్నగారిగడ్డ, చట్టేవారిపాలెం, భాకరాపేట, దీన్‌ధార్లపల్లె, భాకరాపేట పంచాయతీల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం సాగింది. ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎంపీపీ మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపిన సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. సీడీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి మాట్లాడుతూ ఒక్కసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. ఈ మార్పు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయన్నారు. రెండు ఈవీఎంలలో ఫ్యాను గుర్తుపై బటన్ నొక్కాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు కొండారెడ్డి, జడ్పీటీసీ స్వరూప, డివిజన్ పార్టీ అధ్యక్షుడు అక్బర్, ఉమామహేశ్వర్‌రెడ్డి, గురుశంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

రామచంద్రాపురం: తాటిమాకులకండ్రిగ గ్రామానికి చెందిన మహేష్‌బాబు(49) విద్యుత్ షాక్‌తో మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మహేష్‌బాబు తన వ్యవసాయ పొలంలోని బోరు మరమ్మతులకు గురైంది. దీంతో మహేష్‌బాబు, బాలకృష్ణారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రఘునాథరెడ్డి కలసి బోరులోని పైపులు బయటకు తీస్తుండగా ఇనుప పైపు బరువుకు వాలి పక్కనే ఉన్న విద్యుత్ తీగలపై పడింది. మహేష్‌బాబు షాక్ తగిలి కిందపడిపోయాడు. పక్కనున్న వారు ప్రథమ చికిత్స నిమిత్తం కుప్పంబాదూరు పీహెచ్‌సీకి, మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. బాలకృష్ణారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, రఘునాథరెడ్డికి గాయాలయ్యాయి. ఎస్ఐ చిరంజీవి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాకాల బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



భారీ బైక్ ర్యాలీలో యువతతో కలసి బైక్ నడుపుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



మంచికి ఓటు వేయండి... సంక్షేమాన్ని కొనసాగించండి...

- ఇరవయ్యేళ్లుగా లేని అభివృద్ధి ఐదేళ్లలో చేసి చూపించిన ఎమ్మెల్యే
- పాకాల పంచాయతీ అభివృద్ధికి రూ.24.81 నిధులు అందించాం
- తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్‌రెడ్డి

పాకాల: మంచికి ఓటేయండి... సంక్షేమాన్ని కొనసాగించండని తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని నేంద్రగుంట నుంచి పాకాల వరకు బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించి, మన ఊరికి.. మన మోహిత్ కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక నాయకులు నేంద్రగుంట వద్ద గజ మాల వేసి, శాలువాలు కప్పి, భారీగా బాణాసంచా పేల్చి మోహిత్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. 1500 బైక్‌లతో నేంద్రగుంట నుంచి పాకాల ఆర్టీసీ బస్టాండ్ మీదుగా చిత్తూరు రోడ్డు కూడలి వరకు భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మోహిత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ హుషారుగా ర్యాలీలో పాల్గొన్నారు. ఎండను సైతం లెక్క చేయడం కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. దారి పొడవునా పూల వర్షం కురిపిస్తూ పార్టీ జెండాలను చేత పట్టి యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధిలో, ప్రత్యేక గుర్తింపు తీసుకరావడంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సఫలీకృతమయ్యారని గుర్తు చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో, ఎమెల్యే కృషితో ఇంతటి ఘనమైన అభివృద్ధిని సాధించగలిగామన్నారు. నియోజవర్గం నుంచి చాలా మంది మంత్రులుగా, ముఖ్యమంత్రిగా కూడా పని చేశారని, అభివృద్ధి మాత్రం చేయలేదని మోహిత్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల సమయంలో టీడీపీ నాయకులు దొంగ హామీలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, తప్పుడు ప్రచారాలు, మాయ మాటలతో నిమ్మించడానికి వస్తారని ప్రజలు మోసపోకుండా జాగ్రత్తగా పడాలని హెచ్చరించారు. టీడీపీ నాయకులు పదవులు వచ్చిన తరువాత వారి సొంత ప్రయోజనాలకే పరిమితమయ్యారని, ప్రజా సమస్యలపై ఏనాడూ ఆసక్తి చూపలేదన్నారు. రాష్ట్రంలో ప్రతీ గడపకు సంక్షేమాన్ని అందించింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన, మధ్య తరగతి వర్గాల ప్రజలందరూ సంతోషంగా ఉండాలంటే మళ్లీ జగనన్నను సీఎం చేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలు, పేద ప్రజలకు వైద్యం అందించి ప్రజలకు రక్షణ కల్పించింది. మన ప్రభుత్వమేనని తెలిపారు. ఎన్నికల పోలింగ్‌కు కేవలం పది రోజుల మాత్రమే ఉందని, ప్రజలందరూ సహకారం అందించి వైఎస్సార్ సీపీని ఆదరించి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. పగలు, రాత్రి అని తేడా లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజలకు, కార్యకర్తలకు భరోసా కల్పించారు. జగనన్న సీఎం చేసుకునే వరకు కష్టపడి పని చేయాలని, అందుకు అందరూ సిద్ధంగా ఉండాలని నినదించారు. పాకాల పంచాయతీలో రూ.24.81 కోట్లతో అభివృద్ధి చేశామని, రాబోవు కాలంలో మరింతగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మన ప్రభుత్వ హయాంలో ఇంత అభివృద్ధి జరిగిందని తెలపడానికి చాలా సంతోషంగా ఉందని మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు.



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తూ...



గజమాలతో సత్కారం

ఈ తరహా ప్రజాదరణ చూడలేదు

1958 సంవత్సరం నుంచి ప్రత్యేక రాజకీయాల్లో ఉన్నానని, ఈ తరహాలో ప్రజాదరణ గతంలో ఏ నాయకుడికి చూడలేదని, ప్రజలందరూ ఎండను సైతం లెక్క చయకుండా ఇంతటి ఆదరణను యువ నాయకుడు మోహిత్‌రెడ్డిపై చూపడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ జయదేవ్‌నాయుడు పేర్కొన్నారు. 20 సంవత్సరాలుగా జరగని అభివృద్ధి కేవలం 5 సంవత్సరాల్లో చెవిరెడ్డి కుటుంబం చేసి చూపించారని, భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా నిలిచే చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకునేంత వరకు అంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అందుబాటులో ఉంటాం... ఆదరించండి

పాకాల: చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి పల్లెను ప్రగతి పథంలో నడిపించాం.. చేసిన అభివృద్ధి పనులను గుర్తించండి.. అందరికీ అందుబాటులో ఉంటాం .. ఈ ఎన్నికల్లో మోహిత్ అన్నయ్యను ఆశీర్వదించండి.. మళ్లీ గెలిచాక మరింత అభివృద్ధిని కొనసాగిస్తామంటూ ఆయన సోదరుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి అభ్యర్థించారు. పాకాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆయనకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో యువత, గ్రామస్తులు పాల్గొన్నారు. మోహిత్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలవగానే చంద్రగిరి రూపురేఖలు మార్చడంతో పాటు యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రణాళికలను సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. జగనన్నను మరోసారి సీఎం చేయాలని అభ్యర్థించారు.



పాకాలలో ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరికి రెండు బ్యాలెట్ యూనిట్లు

తిరుపతి అర్బన్: చంద్రగిరి అసెంబ్లీకి రెండు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోచంద్రగిరి నియోజకవర్గానికి సంబంధించి సప్లిమెంటరీ బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రగిరిలో 24 మంది పోటీలో ఉన్నందున అదనపు బ్యాలెట్ యూనిట్ అవసరమైన మేరకు రిజర్వుతో కలిపి 477 సప్లిమెంటరీ బ్యాలెట్ యూనిట్‌లకు ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. డీఆర్‌ఓ పెంచల కిషోర్, ఆర్‌ఓ నిషాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



పేరూరులో ఎన్నికల ప్రచారం

చంద్రగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని పేరూరులో సర్పంచ్ దామినేటి కేశవులు ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

– తిరుపతి రూరల్

జగనన్న పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం



లింగేశ్వరనగర్ పంచాయతీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి, సర్పంచ్ కోటేశ్వరరావు

తిరుపతి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రతి ఇంటికి పార్టీలకు అతీతంగా పారదర్శకంగా సంక్షేమ ఫలాలను అందించినట్లు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి తెలిపారు. తిరుపతి రూరల్ మండలం లింగేశ్వరనగర్ పంచాయతీలో శుక్రవారం ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. సర్పంచ్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు.

మండే ఎండలో మాకెందుకీ కష్టాలు...



పింఛను నగదు పొందేందుకు బ్యాంకులో పడిగాపులు కాస్తున్న వృద్ధులు

- వృద్ధుల శాపనార్థాలు చంద్రబాబుకు తప్పక తగులుతాయి
- మా ఉసురు పోసుకుని మట్టి కొట్టుకుపోతాడు
- బ్యాంకుల వద్ద పింఛన్ల నగదు కోసం వృద్ధుల అగచాట్లు

చంద్రగిరి: ఎన్నికలు వచ్చాయన్న నెపంతో చంద్రబాబు నాయుడు మాలాంటి వృద్ధులను ఇబ్బందులు పెడుతున్నాడు. వలంటీర్ల ద్వారా వచ్చే పించన్‌ను అడ్డుకుని, మళ్లీ చంద్రబాబు పాలనను గుర్తు చేస్తున్నాడు. ఇంత ఎండలో బ్యాంకు ఎలా తిరగాలి, మమ్మల్ని ఇంతలా క్షోభ పెడుతున్న ఈ చంద్రబాబు మట్టికొట్టుకుపోతాడు అంటూ చంద్రగిరి మండలంలోని పింఛనుదారులు మండిపడుతున్నారు. చంద్రబాబు అండ్ కో ద్వారా ఎన్నికల కమిషన్‌కు వలంటీర్ వ్యవస్థపై తప్పుడు ఫిర్యాదులు చేయించి పింఛన్ల పంపిణీని అడ్డుకున్నాడు. గత నెలలో సచివాలయంలోనైనా పింఛను తీసుకునే వృద్ధులకు ఈ నెల బ్యాంకులో తీసుకొనేలా చేసి మరింత ఇబ్బందులకు గురి చేయడంతో వృద్ధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ పాపాలు శాపాలుగా తగులుతాయి చంద్రబాబూ...



పాకాల: వృద్ధులు పడుతున్న అగచాట్లు చంద్రబాబు నాయుడికి శాపాలుగా మారుతాయి. ప్రతీ నెలా వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్ ఇచ్చేవారు. గత రెండు నెలలుగా పింఛన్ కోసం అగచాట్లు పడుతున్నాం. బ్యాంకు ఖాతాలో జమ అయిందన్నారు, మండుటెండలో బ్యాంకు వద్దకు వెళితే అక్కడ ఆధార్ లింకు కాలేదని, వేలిముద్ర పడలేదని చెప్పారు. ఒకటో తేదీ నిద్రలేపి పింఛన్ ఇచ్చేవారు. ఈ పాపాలన్నీ చంద్రబాబుకు తగులుతాయి. ఇంత మంది ఉసురు తగిలి అడ్రస్సు లేకుండా పోతాడు. ఈ ప్రభుత్వ హయాంలో ఏ నాడూ పింఛన్ కోసం ఇంత ఆలోచించింది లేదు.

– పి.కృష్ణమ్మ, చెన్నుగారిపల్లి పంచాయతీ, పాకాల మండలం

ఎండ వేడిమిలో మాకెందుకు ఇంత శిక్ష



వృద్ధులు అని జాలి కూడా లేకుండా ఎండ వేడిమిలో మాకెందుకు ఇంత శిక్ష. నాలుగున్నరేళ్లుగా ప్రస్తుత ప్రభుత్వం మాకు ఇంటికి వచ్చే పింఛన్లను అందించింది. ఇప్పుడేమో ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదులు చేసి మాకు పింఛన్లను ఇంటికి కాడికి వచ్చి ఇవ్వకుండా అడ్డుకున్నారు. 45 డిగ్రీల ఎండలో బ్యాంకు కాడికి పోయి పింఛను తీసుకోవాలని చెప్పినారు. మేం ఏమి నేరం చేశామని ఇంత శిక్ష విధించాడు.- **నాగమణి, హమిదాబి, చంద్రగిరి**

ఒకటో తేదీనే మందులు కొనుక్కోవాలి



ప్రతి నెలా ఒకటో తేదీన మందులు కొనుక్కునే వాడిని. ఇప్పుడు మందులు కొనుక్కోవాలంటే ఇంటికి వచ్చి పింఛను ఇవ్వలేదు. పోయిన నెలలో సచివాలయంలో పింఛను తీసుకున్నా. ఇంత ఎండలో బ్యాంకుకు వచ్చాను. ఈ ఎండకు మా ప్రాణాలు పోతే ఎవరు బాధ్యులు. కచ్చితంగా చంద్రబాబు నాయుడే బాధ్యత వహించాలి. మంచివారిని ఎన్నుకుంటేనే ఇలాంటి తప్పుడు నాయకుల నుంచి కాపాడుకోగలుగుతాం. – **నారాయణ గౌడ్, చంద్రగిరి**

ప్రజలే బుద్ధి చెబుతారు



కచ్చితంగా చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్తారు. పింఛనుదారులపై చంద్రబాబు అవలంభించిన తీరు రాష్ట్రంలోని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు. ఎన్నికలు రావడంతో కోర్టులో కేసులు వేసి, ఎన్నికల కమిషన్‌కు తప్పుడు ఫిర్యాదులు చేసి పింఛన్‌ను అడ్డుకున్నాడు. నాలుగున్నరేళ్లుగా ఇంటి వద్దే పింఛను పొందాం. తర్వాత సచివాలయం అన్నారు. ఇప్పుడు బ్యాంకులో తీసుకోమంటున్నాడు. – **శివశంకర్ రెడ్డి, శానంబట్ల**

వృద్ధులంటే చంద్రబాబుకు గిట్టదు



వృద్ధులంటే చంద్రబాబుకు మొదటి నుంచి గిట్టదు. ఆయన హయాంలో పింఛను పొందాలంటే నరకం చూసేవాళ్లం. ఇప్పుడేదో దేవుడి దయతో ఇంటికాడే పింఛను తీసుకుంటూ కాలం వెళ్లదీస్తున్నాం. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు నాయుడు మా పైన కక్ష పెట్టుకుని ఇబ్బందులు పెడుతున్నాడు. ఒకరి తోడు లేకుండా బయటకు వెళ్లలేని మా లాంటోళ్లపై చంద్రబాబు కుట్రలు చేయడం తగదు. – **చెంచమ్మ, శ్రీనివాసమంగాపురం**

ప్రతి పల్లెలో... మా నమ్మకం నువ్వే జగన్

తిరుపతి రూరల్: పేదల ఇళ్లలో సంక్షేమ వెలుగులు నింపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందని తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. ప్రతి పల్లెలోనూ మా నమ్మకం నువ్వే జగన్... అంటూ మరోసారి సంక్షేమసారథికి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నార ఆయన పేర్కొన్నారు. సంక్షేమాభివృద్ధే తమ అజెండా అని పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి రూరల్ మండలం పరిధిలో దుర్గసముద్రం, కేసీపేట పంచాయతీలలో మన ఊరికి–మన మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గసముద్ర పంచాయతీలో యువత బైక్ ర్యాలీతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. మోహిత్‌రెడ్డి కూడా బైక్ నడిపారు. పార్టీ శ్రేణులు జెండాలు పట్టుకుని కదం తొక్కారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలు నీరాజనాలు పలికారు. అడుగడుగునా హారతులు పట్టారు. కరపత్రాలు అందజేసి రానున్న ఎన్నికల్లో బ్యాలెట్ నంబర్ -1 వరుసలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆదరించాలని కోరారు. అనంతరం బహిరంగ సమావేశాలు నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అడపారెడ్డిపల్లిలో క్రేన్ సాయంతో పార్టీ రంగులతో కూడిన గజమాలతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని సన్మానించారు. అనంతరం గ్రామంలో మోహిత్‌రెడ్డి రోడ్‌షో నిర్వహించారు. వాహనం ముందు కోలాటాలు, డప్పుల మోత మోగింది. స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు అంకితభావంతో సేవ చేస్తానని ఆయన తెలిపారు. ×మీ బిడ్డగా ఆశీర్వదించండి.. మీ కోసం బాధ్యతగా పనిచేస్తాను₹ అని మోహిత్ రెడ్డి వెల్లడించారు.



దుర్గసముద్రం బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



దుర్గసముద్రంలో పూలు చల్లుతూ హారతులు పడుతున్న మహిళలు

సంక్షేమాభివృద్ధి

ఏ ప్రభుత్వం చేయలేని విధంగా సంక్షేమం, అభివృద్ధి చేసి చూపామని మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. దుర్గసముద్రం పంచాయతీలో 4,667 మందికి రూ.25.32 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా నిధులు పంపిణీ చేశామన్నారు. అలాగే రూ.12.71 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని వెల్లడించారు. కేసీపేట పంచాయతీలో రూ.26.97 కోట్ల సంక్షేమ నిధులు లబ్ధిదారులకు అందుతున్నాయని తెలిపారు. అత్యధికంగా పెన్షన్ కానుక కింద 576 మందికి రూ.6.27 కోట్లు అందుతుందన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ లేకుండా రూ.4.61 కోట్ల నిధులతో పంచాయతీలో సకల సౌకర్యాలు కల్పించామని స్పష్టం చేశారు. దుర్గసముద్రం సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ చంద్రావతి మునిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శంకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నాదమునిరెడ్డి, జ్యోతినాథ రెడ్డి, నాగిరెడ్డి, కేసీపేట పంచాయతీ పార్టీ అధ్యక్షుడు నరేంద్ర రెడ్డి, ధనుంజయ రెడ్డి, తులసి, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.